## గౌరవనీయ న్యాయమూర్తి శ్రీ.ప్రవీణ్ కుమార్

## క్రిమినల్ అప్పీల్ నెంబరు.428/2016

తీర్పు:-

యస్.సి.నెంబరు.194/2006 లో 23-09-2006న తూర్పు గోదావరి, రాజమండ్రిలోని 2వ అదనపు సహాయ సెషన్స్ జడ్జి (ఫాస్ట్ ట్రాక్ కోర్టు) వెలువరించిన తీర్పును సవాలు చేస్తూ ప్రభుత్వం నిందితులకు విధించిన శిక్షను పెంచాలని కోరుతూ సి.ఆర్.పి.సి.లోని సెక్షన్ 378(3) మరియు (సి) కింద ఈ క్రిమినల్ అప్పీలు దాఖలైంది.

వెసులుబాటు కోసం, పార్టీలు ఇందులో ఇక మీదట యస్.సి.లో పేర్కొన్న విధంగా సూచించబడతారు .

వాదాంశాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి:

2005 నవంబరు 12వ తేది రాత్రి సుమారు 8 గంటల ప్రాంతంలో పి.డబ్ల్యు.1 భర్తకి మరియు తల్లికి భోజనం పెట్టి ఇంటి వెనుక ఉన్న దడిలోకి వెళ్లి దుస్తుల్ని తీసేసి స్నానముచేయడానికి ఉపక్రమించింది. అదే సమయంలో అటుగా వెళుతున్న నిందితుడు ఆమెను అనుభవించాలన్న ఉద్ధేశంతో దడిలోకి చొరబడి ఆమె దగ్గరకు వెళ్లి చేతులతో ఆమె వీపు తాకుతూ అసభ్యంగా ప్రవర్తించాడు. వెంటనే పి.డబ్ల్యు.1 వెనక్కి తిరిగి చూడగానే అతను ఆమె చేతుల్ని గట్టిగా పట్టుకుని గదిలోకి ఈడ్చుకు వెళ్లి అక్కడే ఉన్న దూది కుప్ప మీదకి తోసి ఆమె పైకి లంఘించి ఆమె నోరు మూసి ఆమె అంగీకారం లేకుండా ఆమెను బలవంతంగా అనుభవించి ఈ విషయాన్ని బయట పెడితే తీవ్ర పరిణామాలు

ఉంటాయని బెదిరించాడు. ఆ ఆరోపణల మీద చార్జ్ షీట్ దాఖలై పి.ఆర్.సి.నెంబరు.5/2006 నమోదు చేయడం జరిగింది మరియు నేర విచారణకు యస్.సి.నెం.194/2006 కేటాయించబడింది.

నిందితులు హాజరీలో విషయాలు పరిశీలించి సంతృప్తి చెందిన మీదట ఇండియన్ పీనల్ కోడ్ సెక్షన్ 376 కింద చార్జి నమోదయిన తర్వాత నిందితుడికి తెలుగులో చదివి వినిపించ గానే తను నేరం చేయలేదని, ఘటనపై విచారణ జరిపించాలని కోరాడు.

ప్రాసిక్యూషన్ పి.డబ్ల్యులు 1 నుంచి 9 వరకు వాంగ్మూలాలు నమోదు చేసింది మరియు ఎగ్జిబిట్లు పి.1 నుంచి పి.12 మరియు ఏం.ఓలు (మెటీరీయల్ ఆబ్జెక్ట్స్) 1 నుంచి 4 వరకు గుర్తించడము జరిగింది. ప్రాసిక్యూషన్ సాక్ష్యం ముగిసిన తర్వాత, సి.ఆర్.పి.సి. సెక్షన్ 313 ప్రకారం నిందితుడికి రికార్డులో నమోదయిన విషయాలను విశద పరచగా నిందితుడు వాటిని తిరస్కరించాడు. నిందితుడి తరపున డి.డబ్ల్యు.1 వాంగ్మూలం నమోదు చేయడం జరిగింది.

కార్డులోని సాక్ష్యాధారాలను విశ్లేషించిన తర్వాత ట్రయల్ కోర్టు నిందితుడిని ఇండియన్ పీనల్ కోడ్ సెక్షన్ 376 ప్రకారం దోషిగా ప్రకటిస్తూ ఏడు సంవత్సరాల కఠిన కారాగార శిక్ష, రూ.3000/- జరిమానా విధించింది. జరిమానా చెల్లించకుంటే మరో మూడు నెలలు సాధారణ జైలు శిక్ష అనుభవించాలని తీర్పు వెలువరించింది. దాన్ని సవాలు చేస్తూ నిందితుడికి విధించిన శిక్షను పెంచాల్సిందిగా అభ్యర్థిస్తూ ప్రభుత్వం ఈ అప్పీలు చేసింది.

27-01-2015న ఈ కోర్టు కేసు విచారణకు నాలుగు వారాలకు వాయిదా వేస్తూ నిందితుని సరియైన చిరునామా తెలుసుకుని నాలుగు వారాల్లోగా కోర్టుకు సమర్పించాల్సిందిగా పబ్లిక్ ప్రాసిక్యూటర్ ని ఆదేశించింది. అయితే ఇప్పటి వరకు ప్రాసిక్యూషన్ నిందితుడికి నోటీస్ సర్వ్ చేయడం గాని, అతని సరియైన చిరునామాను కోర్టులో దాఖలు చేయడం గాని చేయలేక పోయింది. నిందితుని సరియైన చిరునామా కోర్టుకు సమర్పించగలరా అన్న ప్రశ్నకి పబ్లిక్ ప్రాసిక్యూటర్ వద్ద ఎలాంటి సమాధానము లేదు.

దీన్ని దృష్టిలో ఉంచుకొని, మునిపే నిందితుడిపై అభియోగం రుజువు కావడంతో నిందితుడిని ఇండియన్ పీనల్ కోడ్ సెక్షన్ 307 కింద దోషిగా ప్రకటిస్తూ ఏడు సంవత్సరాల కఠిన కారాగార శిక్ష విధిస్తూ కోర్టు తీర్పు వెలువరించడం వల్ల మరియు 27-01-2015 నాటి కోర్టు ఉత్తర్వులను అమలు చేయనందుకు అప్పీలు కొట్టి వేయడమైనది.

ఆ ప్రకారంగా, క్రిమినల్ అప్పీలును కొట్టివేస్తూ తీర్పు వెలువరించడమైనది.

దాని కొనసాగింపుగా, ఇతర పిటిషన్లు, ఏవైనా, పెండింగ్ లో ఉంటే అవి ముగించడమైనది.

_ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _

**సి. ప్రవీణ్ కుమార్, న్యాయమూర్తి**

తేదీ.04.04.2016